విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 3 డిసెంబర్ 2023 8పేజీలు

తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్

---- చిత్తూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు ----

విశాలాంధ్ర -చిత్తూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుఫానుగా మారుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులతో మాట్లాడుతూ. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు గుండం తుఫాను గా మారుతున్న నేపథ్యంలో ఈ ప్రభావంతో జిల్లా లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా స్థాయి అధికారులు మొదలు మండల స్థాయి అధికారులు,గ్రామ స్థాయి వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077356 అని తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని జలాశయాల వద్ద చెరువుల నీటి నిల్వ సామర్థ్యం ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, వాగులు వంకలు వద్ద ప్రజలు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా అప్రమత్తంగాఉండాలన్నారు.

ముందస్తు చర్యలు చేపట్టాలి

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర -చిత్తూరు : బంగాళాఖాతంలో తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే హెచ్చరికల నేపథ్యంలో నగరపాలక అధికారులు, యంత్రాంగం క్షేత్రస్థా యిలో అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ అరుణ ఆదేశించారు. శనివారం కమిషనర్ నగరంలోని తేనబండ రోడ్డు వంతెన, వీర భద్ర కాలనీ, నివానది కల్వర్టు తదితర లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవకుండా తగిన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నీవా నదిలో నీటి ప్రవా హానికి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. వర్షాల నేపథ్యంలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికా రులు ప్రత్యేక అత్యవసర బృందాలను ఏర్పాటు చేయా లన్నారు. విభాగాధిపతులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి లో పరిస్థితి అంచనా వేసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాల న్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో లోకేష్, ఎంఈ గోమతి, డీఈ వెంకట ప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, వార్డ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

సముద్రంలో చేపలవేటకు వెళ్లొద్దు

- పునరావాస కేంద్రాల ఏర్పాటుకు సిద్దంగా వుండాలి.
- అధికారులు సెలవుల్లో వుంటే వెంటనే విధుల్లోకి చేరాలి : జిల్లా కలెక్టర్
- ఈనెల నిత్యావసర వస్తువుల పంపిణీ నేడు, రేపు లోపు పంపిణీ చేయండి: జెసి

విశాలాంధ్ర- తిరుపతి : తుఫాన్ చెన్నై - నెల్లూరు మధ్య తుఫాన్ తీరందాటే అవకాశం వుందని పడమట దిశగా మారితే ప్రభావం జిల్లాపై అధికంగా ఉంటుందని, పునరావాస ఏర్పాట్లు సిద్ధంచేయాలని ప్రభుత్వ అధికారులు , సిబ్బంది సెలవుల్లో వుంటే వెంటనే విదుల్లోచేరి అందుబాటులో వుండాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఆదేశించారు.శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో జిల్లా అధికారులతో , డివిజన్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తుఫాన్ ప్రభావంపై జిల్లాలో అధికారులు చేపట్టాల్సిన పనులపై కలెక్టర్, జెసి డి కె బాలాజీ పలు సూచనలు చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం మనపై వుండే అవకాశం వుందని, ఇప్పటికే జిల్లా లో వర్షాలు పడుతున్నాయి, తుఫాన్ వల్ల మరింత ప్రభావం ఉంటుందని అప్రమత్తంగా వుండాలన్నారు.

2లో

తుఫాన్ నేపథ్యంలో.... 3 రోజులు అప్రమత్తంగా వుండాలి

సోమవారం పాఠశాలలకు, కళాశాలలకు సెలవు
స్పందన కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లా ప్రజలు అవసరమైతే తప్ప ఈ నెల తేది 3 ఆది వారం నుండి మూడు రోజులపాటు తుఫా న్ ప్రభావం నేపథ్యంలో బయట వెళ్ళరాదని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సోమవారం పాఠశాలలకు, కళాశాల లకు సెలవు ప్రకటించడం జరిగిందని, జిల్లా కలెక్టరేట్లో జరిగే స్పందన కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తప్పనిసరి ప్రభుత్వం ఇచ్చే సూచనలు ఎప్పటికప్పుడు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

ఓటర్ల ప్రత్యేక శిబిరాలను పరిశీలించిన సీఈఓ

విశాలాంధ్ర -పులిచెర్ల -కల్లూరు : పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన ఓటు నమోదుకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబి రాలను శనివారం జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు.

2

చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిని ప్రభుత్వమే కొనసాగించాలి

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లా కేంద్రంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వ మే కొనసాగించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని ,చిత్తూరు ఆసుపత్రిలో అన్నీ విభాగాలకు ప్రభుత్వానికి సంబంధించి నైపుణ్యం కలిగిన డాక్టర్లను,టెక్నీషియన్స్, సిస్టర్లను , ఆస్పత్రి స్థాయికి తగ్గ సిబ్బందిని నియమించాలని కోరుతూ సిపిఐ నగర కార్యదర్శి వి.సి. గోపీనాథ్ నాయకత్వం శనివారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం గత ప్రభుత్వం అపోలో యాజమాన్యానికి ప్రభుత్వ ఆసుపత్రిని 33 సంవత్సరాల కు లీజుకు ఇస్తే , ఆసుపత్రికి చుట్టుపక్కల మండలాల నుండి వైద్యం కోసం వస్తున్న పేషం ట్లకు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వస్తున్న పేషెంట్లు కు చిన్న జబ్బు అయినా పెద్ద జబ్బు అయినా ఆస్పత్రిలోనే పరీక్షలు చేయకపోగా ప్రైవేట్ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నా రని ఈ విధానం సరైనది కాదని వాపోయారు. మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో సంస్థకు లీజుకు అప్పజెప్పితే సరైన వైద్యం అందక పేషెంట్లు వారి కుటుంబాలు ఇబ్బం దులకు గురి అవుతున్నారని ఆవేదన చెందుతున్నారు. పేరు ప్రఖ్యాతిగాంచిన అపోలో ఆసుపత్రి లో ఇన్ పేషెంట్లు ,అవుట్ పేషెంట్లకు పరీక్షలన్నీ బయట చేసుకొని రమ్మనడం శోచనీయమ న్నారు. ప్రభుత్వానికి సంబంధించిన డాక్టర్లు, టెక్నీషియన్లు, సిస్టర్లు,తో పాటు ఆస్పత్రి స్థాయికి తగ్గ సిబ్బంది లేకపోవ డంతో పేషెంట్లకు తీరని అన్యాయం జరుగుతుందని తీవ్రంగా విమర్శించారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిగా తొలగించి ప్రైవేటు కార్పొరేట్

2లో

తప్పులుంటే సరిచేయండి

ఓటర్ నమోదు అధికారి హరిత

విశాలాంధ్ర- తిరుపతి : కొత్త ఓటర్ నమోదుకు మరోసారి అవ కాశం కల్పిస్తూ, ప్రస్తుత ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఏమైనా ఉంటే స్వీకరించి, తుది ఓటరు జాబితా నమోదుకు సరైన పద్ధతులు పాటించేలా జాగ్రత్తగా ఉండాలని తిరుపతి ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నగరంలో శనివారం, ఆదివారం ప్రజల కోసం పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాలను కమిషనర్ హరిత ఐఏఎస్ శనివారం సత్యనారాయణపురంలోని ఎలిమెంటరీ స్కూల్, జడ్పీ హైస్కూల్లోనూ, అదేవిధంగా సుబ్బారెడ్డి నగర్ లోని సరస్వతి శిశుమందిర్ పాఠశాల, మరికొన్ని శిబిరాలను పరిశీలిం చారు.

2లో

సముద్రంలో చేపలవేటకు వెళ్లొద్దు

(మొదటి పేజీ తరువాయి) అధికారులు, సచివాలయ సిబ్బంది స్థానికంగానే 24 గంటలు అందుబాటులో వుండాలి అన్నారు. డివిజన్ స్థాయి లో ఆర్డిఓ లు , డి ఎస్ పి లు తమపరిధిలో ఎలాంటి మానవ , పశు సంపద నష్టం జరగకుండా ప్రణాళికలు , హెచ్చరికలు జారీచేయాలని డివిజన్, మండల స్థాయి కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు కావాలని ఇప్పటికే తెలిపామని అన్నారు. ప్రభావిత ప్రాంతాలు ఈ రోజే పర్యటించి అవసరమున్న చోట చేపట్టాల్సిన పునరావాస కేంద్రాలు , లోతట్టు ప్రాంతాల వారిని గుర్తించి అప్రమత్తం చేయాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో అన్నివసతులు వుండేలా చూడాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దారులు ఎస్. హెచ్ .ఓ. లు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అన్నారు. పెట్రోల్ బంకు లో డీజిల్, పెట్రోల్ అత్యవసర పరిస్థితుల్లో స్టాక్ ఉండేలా చూడాలని, గ్యాస్ సిలిండర్లు అందుబాటులో వుండాలని అన్నారు. గ్రామాల్లో , పట్టణాల్లో డి పి ఓ, మునిసిపల్ శాఖలు నేడే మురికి కాలువలు పూర్తి స్థాయిలో శుభ్రపరచాలి, నీటిపారుదల శాఖ త్రాగునీటి ట్యాంకుల సుభ్రపరిచి నిరంతరం నీటిని నింపేలా , త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రహదారులకు సంబంధించి పంచాయితీ రాజ్ , ఆర్ అండ్ బి శాఖలు , ఇరిగేషన్ శాఖ ఇప్పటికే జిల్లాలో వర్షాలు పడుతున్నాయి చెరువులు, వాగులు, వంకల వద్ద సిబ్బంది నియమించి పర్యవేక్షించాలి అన్నారు. పశుసవర్ధక శాఖ ఫీడ్ , పౌడర్ , మెడిసిన్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ పిహెచ్ సిలు, సిహెచ్ సి లు 24 గంటలు అందుబాటులో వుండాలి అన్నారు. పునరావాస కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు కావాలని అన్నారు. విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా చూడాలని ఇబ్బందులు తలెత్తే వెంటనే పునరుద్ధరణ జరగాలని అన్నారు. చేపలవేట కు వెళ్లినవారిని నిన్ననే తిరిగి రమ్మన్నాం, వచ్చారు అంటున్నారు మరోసారి మత్స్యశాఖ పరిశీలించాలి అన్నారు. జేసి మాట్లాడుతూ జిల్లాలో రేషన్ పంపిణీ జరుగుతున్నది, ఎం.డి.యు.లు రెండురోజుల్లో పూర్తీ చేసేవిధంగా కొద్ది సమయం ఎక్కువగా కేటాయించి పంపిణీ చేయాలి, తుఫాన్ ప్రభావంతో రేషన్ అందలేదని ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడండి అన్నారు.జిల్లా కలెక్టరేట్ నుండి డి ఆర్ ఓ పెంచల కిషోర్ , జిల్లా అధికారులు పాల్గొనగా డివిజన్ స్థాయి మండల స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

ప్రభుత్వమే కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి) వ్యక్తులకు అప్పజెప్పడానికి ప్రయత్నం జరుగుతున్నట్లు అనుమానాన్ని వ్యక్తపరిచారు. ప్రభుత్వం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పితే నిరుపేద ప్రజలు, సామాన్య ప్రజలు వైద్యం చేసుకోలేని పరిస్థితి వస్తుందని దుయ్యా బెట్టారు. ఓ పి టికెట్టు నుండి అన్ని పరీక్షలతో పాటు బెడ్ చార్జీలు కూడా వసూలు చేసే ప్రమాదం ఉందని వాపోయారు .చిత్తూరు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడం దురదృష్టకర మన్నారు. చిత్తూరు జిల్లా విభజన తర్వాత జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి లేకపోతే ఇది ప్రభుత్వానికే అవమానం అన్నారు.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోతే నిరుపేదలు చికిత్స చేయించుకునే స్తోమత లేక ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన చీఫ్ సెక్రటరీ , ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ముఖ్య కార్యదర్శి చిత్తూరు జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తరలించకుండా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ,అన్ని విభాగాలకు నైపుణ్యం కలిగిన బాధ్యతాయుతమైన ప్రభుత్వానికి సంబంధించిన డాక్టర్లను, సిస్టర్లను, టెక్నీషియన్లను, ఆస్పత్రి స్థాయికి తగ్గ శానిటేషన్ సిబ్బందిని నియమించే వరకు అఖిలపక్ష పార్టీలను, ప్రజాసంఘాలను, కార్మిక సంఘాలను, విద్యార్థులను,సమీకరించి ఉద్యమం చేపట్టనున్నట్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి.సి.గోపినాథ్, పార్టీ సీనియర్ నాయకులు కే.మణి, పార్టీ జిల్లా నాయకులు దాసరి చంద్ర ,బి.ఆరుముగం రెడ్డి, కే.రమాదేవి, పి .రఘు, పి గజేంద్రబాబు ,హెచ్. బాలాజీ రావు, లతా రెడ్డి ,శ్యామల, ఎస్. రమేష్ బాబు కే .చంద్ర య్య, చాంద్ బాషా, తిరువంగడం, ఎన్.చిట్టెమ్మ శంషాద్ బేగం, బషీర్ పాల్గొన్నారు

తప్పులుంటే సరిచేయండి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా కమీషనర్ హరిత మాట్లాడుతూ శని, ఆదివారాల్లో తిరుపతి నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఆ ప్రాంతాల ఓటర్ల ముసాయిదా జాబితాతో బూత్ లెవెల్ ఆఫీసర్లు ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ముసాయిదా ఓటర్ జాబితాలో పేర్లను పరిశీలించుకోవచ్చని, ఒకవేళ తమ పేర్లు ఓటర్ లిస్టులో లేకపోతే వెంటనే నమోదు చేయించుకోవాలని, అదేవిధంగా మరణి చిన వారి ఓట్లు జాబితాలో ఇంకనూ ఉంటే సరైన ఆధారాలతో ఆ ఓట్లను తొలగించేందుకు దరఖాస్తులు చేయాల న్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు సూచనలు జారీ చేస్తూ గుర్తింపు పొందిన రాజకీ య పార్టీల ప్రతినిధులైన బూత్ లెవెల్ ఏజెంట్లకు సమాచారం ఇచ్చి, వారికి మసాయిదా జాబితాను చూపించి, అందులో ఏవైనా చేరికలు, మార్పులు ఉంటే వ్రాతపూర్వకంగా దరఖాస్తులు స్వీకరించాలని, అలాంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తమ దృష్టికి తీసుకురావాలని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత సూచించారు. కమిషనర్ వెంట తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అదనపు అధికారి, తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణా వున్నారు.

ఓటర్ల ప్రత్యేక శిబిరాలను పరిశీలించిన సీఈఓ

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ ఓటు నమోదుకు అందిన క్లెయిమ్లను బి. ఎల్. ఓ. లు క్షుణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్లను ఓటర్ల జాబితా నందు నమోదు చేయుటకు కృషి చేయాలని అన్నారు. ఫారం -7ను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎలాంటి తప్పులు లేకుండా ఓటర్ జాబితాను రూపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో తహశీల్దార్ శేషగిరిరావు ,కార్యదర్శి యుగంధర్, సీనియర్ అసిస్టెంట్ వాణి , వీఆర్ఓ శకుంతల, మౌనిక , ఉపాధ్యాయులు వేణుగోపాల్, వెంకట సిద్దులు, సచివాలయ సిబ్బంది భరత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో ఏడుగంగల జాతర విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సమన్వయంతో ఏడుగంగల జాతర విజయవంతం చేద్దామని ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. ఏడుగంగల జాతర నిర్వహణపై గంగమ్మ కమిటీలు, అధికారులతో ముత్యాలమ్మ గుడి కళ్యాణమండపంలో శనివారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, 1వ పట్టణ సీఐ అంజూ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీని వాసులు మాట్లాడుతూ... ఏడుగంగల జాతర విజయవంతానికి సమిష్టి కృషి అవసరం అన్నారు. యువత నెల రోజులుగా జాతర ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారన్నారు. జాతర కమిటీకి ప్రత్యేక గుర్తింపు ఇచ్చే విధంగా సారె వారి ద్వారానే తీసుకొస్తామన్నారు. శ్రీకాళహస్తీ శ్వర స్వామి ఆలయం తరపున ఏడు గంగమ్మ తల్లికి సారెను సమర్పి స్తామ న్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధు సూదనరెడ్డి పాల్గొంటారన్నారు. ఇక 1వ పట్టణ సీఐ అంజూ యాదవ్ మాట్లాడుతూ... అందరి సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ, బందో బస్తు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ అత్యున్నత పారిశుద్ధ్యం అందించడానికి కృషి చేస్తామన్నారు. జాతర నిర్వాహక కమిటీ అధ్యక్షులు స్వర్ణమూర్తి మాట్లా డుతూ... జాతర నిర్వహణకు అన్ని శాఖలు సహకరించాలని కోరారు. గంగమ్మలు మూలస్థానాలు చేరుకోవడంలో ఆలస్యం కాకుం డా ఈ ఏడాది అమ్మవారి అభిషేకాన్ని రాత్రి పది గంటలకే చేపట్టి, 12:30 కి గంగమ్మ లు మూలస్థానాలకు బయలుదేరే విధంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజూరు బాలసుబ్ర హ్మణ్యం, ఏడు గంగమ్మ జాతర కమిటీ సభ్యులు సెన్నీరు కుప్పం శేఖర్, మొగరాల గణేష్,కోళ్ల హరినాథ్, పాలమంగళం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

విశాలాంధ్ర - సోమల : సోమల లో శనివారం ఉదయం సోమల వెలుగు ఆఫీస్ నందు ఏపిఎం శివ ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ మరియు బాల్య వివాహాల నిర్మూలన గురించి సమావేశం జరిగి ంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి ఎంపీడీవో నాగరాజు పాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతూ 21వ శతాబ్దంలోకి అడుగుపెట్టి రోబోటిక్‌తో శస్త్ర చికిత్సల జరుగుతున్న నేటి కాలంలో ఇంకా లింగ వివక్షత గురికావడం బాల్యవివాహాలు జరగడం నిజంగా దురదృష్టకరం అని తెలిపారు. ఈ లింగ నిర్ధారణ మరియు బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. గ్రామస్థాయిలో ఏ మూల ఏమి జరిగినా వెంటనే సంఘ సభ్యుల కు సంఘ మిత్రలకు తెలుస్తుంది. ఇలాంటివి ఏమైనా జరిగితే సం బంధిత అధికారులకు తెలియజేయాలని వివరించారు. ఏపిఎం శివ మాట్లాడుతూ బాల్యవివాహాల నుండి కాపాడేందుకు, లైంగిక వేధింపుల నుంచి కాపాడేందుకు దేశవ్యాప్తంగా ఒకే ఒక టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుంది. అదే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 112 , 1098. బాలల సంరక్షణ కొరకు 24 గంటలు పాటు సేవ లు అందిస్తున్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ప్రతి సంఘ సభ్యురాలు వద్ద తప్పకుండా ఉండాలని ఏపీఎం శివ పేర్కొన్నారు. సోమల మహాత్మా గాంధీ కూడలి నందు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోదండ రాజు, మాజీ సర్పంచ్ శ్రీరా ములు, ఏవో సుధాకర్, సీసీలు నరసింహులు, గంగోజి, ఏపి ఎం దినకర్ బాబు, బెంగళూరు సాంబయ్య, మండల సభ్యులు అధ్యక్షురాలు రెడ్డమ్మ, కోశాధికారి కోమల, సంఘమిత్రలు మరియు వివో లీడర్లు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

డిసెంబర్ 8న శ్రీ అయ్యప్ప స్వామి 42వ పూజోత్సవం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలో డిసెంబర్ 8వ తేదీ సాయంత్రం అయ్యప్ప స్వామి 42వ కర్పూర జ్యోతి పూజోత్సవం నిర్వహించనున్నట్లు భగవాన్ శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 4వ తేదీన అయ్యప్ప స్వామి జ్యోతి పూజోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన అయ్యప్ప స్వామి సేవా సంఘం వారు నాయుడుపేట పట్టణంలోని గాంధీ పార్కు వద్ద కర్పూర జ్యోతి పూజోత్సవం ఏర్పాట్లను ముమ్మరం చేశారు. మిచాంగ్ తుఫాను ప్రభావం కారణంగా కర్పూర జ్యోతి పూజోత్సవ కార్యక్రమాన్ని 8వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు వారు తెలిపారు. కర్పూర జ్యోతి పూజోత్సవం అనంతరం 9వ తేదీన అన్నదాన కార్యక్రమం జరుగుతోందని వారు తెలిపారు. పట్టణ ప్రజలు,అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని 8 వ తేదీ జరగనున్న అయ్యప్ప స్వామి కర్పూర జ్యోతి పూజోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

----- ఏపిఎం చంద్రమోహన్ -----

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వెలుగు ఏపీఎం చంద్రమోహన్ అన్నారు. పులిచెర్లలో శనివారం మహిళా సంఘాల సమైక్య ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ బాల్యవివాహాలు ఎవరైనా చేసుకుంటే సభ్యులు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్థాయిలో బాల్య వివాహాల పైన అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిసిలు, పాహిద్ భాష, తేజవతి, పవనకుమారి, సుశీల, గ్రామ సమైక్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యం వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం : ఎమ్మెల్యే



విశాలాంధ్ర - గూడూరు : యువతలో నైపుణ్యం వెలికితీసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. శనివారం గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆడుదాం ఆంధ్ర కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని గూడూరు నియోజకవర్గంలోని యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని వారి ప్రతిభను ఆంధ్ర రాష్ట్రానికి, తమ ప్రాంతంలోని ప్రజలకు చాటి చెప్పాలని కోరారు.మంచి క్రీడాకారులను సమాజానికి అందించడానికి ఏర్పాటు చేసిన గొప్ప కార్యక్రమం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతా లలోని యువత కోసమే ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. జగన్ సీఎం అయిన తర్వాత రాష్ట్రం లోని క్రీడామైదానాలు చాలా వరకు సర్వాంగ సుం దరంగా తీర్చిదిద్దారన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం వస్తుందనే ఉద్దేశ్యంతో ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టడం అభినందనీయమన్నారు. నియోజక వర్గంలోని యువకులు ఈ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్. శివకుమార్, పి. కరీముల్లా ఖాన్, ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ కో ఆర్డినేటర్, గూడూరు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సబ్ సెంటర్ గూడూరు హాకీ కోచ్ దీపక్ ఆకాష్, యమహా సుబ్రహ్మణ్యం, అజీజ్ బాషా, సుమన్ రెడ్డి, మురళి, క్రీడాకారులు పాల్గొన్నారు.

గూడూరు హైస్కూళ్లలో ఉర్దూ సెక్షన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని సీఎస్ఎం, జీఎస్ ఆర్ఎం, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఉర్దూ సెక్షన్ ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం ఎంఈఓ, హైస్కూల్ హెచ్ఎంలకు ఇన్సాఫ్ సమితి సభ్యులు, సీపీఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ముస్లిం జనాభా అధికంగా ఉందన్నారు. పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మాత్రమే ఉర్దూ ఒక సబ్జెక్టుగా చదివే అవకాశం ఉందన్నారు. చిల్లకూరు శేషమ్మ మున్సిపల్ హైస్కూల్, రెండవ పట్టణంలోని జీఎస్ఆర్ఎం, జెడ్పీ బాలికల హైస్కూళ్లలో ఉర్దూ ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఉందని, హైస్కూల్ స్థాయిలో లేదని దీంతో తల్లిదండ్రులు దూరంగా ఉన్న స్కూళ్లకు పిల్లలను పంపలేక చాలా మంది విద్యార్థులు ఇతర సబ్జెక్టులు అయిష్టంగానే తీసుకుంటున్నారని అన్నారు. అలాగే కొంతమంది విద్యార్థులు డ్రాప్ అవుట్స్ గా మిగిలి పోతున్నారన్నారు. ముఖ్యంగా బాలికలు బడికి దూరమవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎస్ఎం, జీఎస్ఆర్ఎం, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 35 నుండి 40 శాతం వరకూ ముస్లిం విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని సీఎస్ఎం, జీఎస్ఆర్ఎం, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఉర్దూ సెక్షన్ ఏర్పాటుకు ఉన్నతాధికారులు చర్య లు తీసుకోవాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్ మాట్లాడుతూ గూడూరులో అధిక ముస్లిం జనాభా, విద్యా ర్థులు ఉండడంతో హైస్కూళ్లలో ఉర్దూ సెక్షన్ ఏర్పాటు చేయాల న్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇన్సాఫ్ సమితి డివిజన్ నాయకులు షేక్. రఫీ మాట్లాడుతూ ముఖ్యంగా ఉర్దూ బాష హైస్కూల్ స్థాయిలో లేకపోవడం వలన బాలికలు విద్యకు దూరమవుతున్నారన్నారు. దీంతో బాలికా విద్యను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గూడూరు హైస్కూళ్లలో ఉర్దూ సెక్షన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈఓలు 1, 2 సంపత్ కుమార్, కాంచనలకు, సీఎస్ఎం హైస్కూల్ హెచ్ఎం ఏ. శ్రీనివాసులు, జీఎస్ ఆర్ఎం హైస్కూల్ హెచ్ఎం మునవ్వర్ బాషలకు వినతిపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఇన్సాఫ్ సమితి డివిజన్ నాయకులు మహబూబ్ అలీ, హాషింభాను, నసీర్ అహ్మద్, అబూబకర్, సల్మాన్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

యూటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర – బైరెడ్డిపల్లె : బైరెడ్డిపల్లి యుటిఎఫ్ మండల కౌన్సిల్ నందు నూతన కార్యవర్గంశనివారం ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా బాపలనత్తం ఉపాధ్యాయుడు టి మోహన్ , ప్రధాన కార్యదర్శిగా పెద్ద చల్లారగుంట ఉపాధ్యాయుడు రాజేష్ , కోశాధికారిగా కుప్పనపల్లి ఉపాధ్యాయుడు శరవణన్ నూతన కార్యవర్గ ఎన్నికలకు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పి సి బాబు ఎన్నికల అధికారిగా వ్యవహ రించ డంజ రిగింది. వారిఅధ్వర్యంలోనూతనకార్యవర్గంప్రమాణస్వీకారం జరిగింది.

రోడ్డ బాగుచేయండి

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ.. నగరి కుశస్థలి నదిలో ఉన్న రోడ్డు వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయి మూడు సంవత్సరాలవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర మంత్రి రోజాకు ఈ రోడ్డు కనిపించడం లేద వైసీపీ కౌన్సలర్లు నలుగురు ఈరోడ్డు మీదనే వెళ్తున్నారు. రోడ్డు పరిస్థితి కనపడటం లేదా నెంబర్ 1 అభివృద్ధి చేశాం అని అంటున్నారు . ఎక్కడ అభివృద్ధి నగరి నుంచి కీళ్ళపట్టు మార్గమున ఉన్న కుశస్థలి నది వద్ద గత సంవత్సరం వర్షములకు రోడు కొట్టుకుని పోయింది అప్పటి నుండి ఇంతవరకు పట్టించుకోకుండా ఉంటున్నారు అని ప్రశ్నించారు. క్రమంలో ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పుత్తూరులో మత్తుమందు దొంగల హల్ చల్

విశాలాంధ్ర –పుత్తూరు టౌన్ : పుత్తూరు పుత్తూరు మండలం పరమేశ్వర మంగళం నందు పట్టపగలు దొంగలు పడ్డారు శనివారం సాయంత్రం 4.15 నిముషాలకు దాసరి నాగరత్నమ్మ (70) ఇంట్లో పట్టపగలు వారి ఇంట్లో చొరబడి ఆమె మేడలో బంగారం 6 సవరముల బొందు చైన్ తీసుకొని అమెను అదర్శంగా మొహం మీద గుద్ది గొంతు పిసికి వేసారు. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. స్థానికలో చుట్టుపక్కల భయాందోళనకు గురవుతున్నారు పట్టపగలే దొంగలు హల్ చల్ చేస్తున్నారు సాటి మహిళలు రోడ్డుపైకి వస్తే చాలు దొంగలు పడాతారని భయంతో మహిళలు గుసగుస లాడుతున్నారు పోలీసు శాఖ వారు నిగలు పెట్టి పూర్తిస్థాయిలో విచారణ జరిపి దొంగలను పట్టుకోవాలని డ్వాక్రా మహిళలు జిల్లా పోలీసు శాఖ వారికే విజ్ఞప్తి చేశారు.

ఓటరుగా పేరు నమోదు చేసుకోండి

-డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని ముక్కంటి అలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు పోతుగుంట గురవయ్యానాయుడు తనయులు డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం ఆయన 'ఓటు మన హక్కు... ఓటు మన భవిష్యత్తు' అనే కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున రాష్ట్ర ఎన్నికల కమిషను ఓటరు నమోదు కార్యక్రమంపై దృష్టి సారించిందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 2,3వ తేదీల్లో ఓటరు నమోదు, చిరునామాల మార్పు, సవరణల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తోందన్నారు. ఇందుకోసం ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు బీఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారు. అక్కడకు వెళ్లి అర్హులైన వారు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవచ్చ న్నారు. ఈ అవకాశం అర్హులైన వారు వినియోగించుకోవాలని డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు కోరారు. ఓటు హక్కు వినియోగం ద్వారా మంచి ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించవచ్చని రాజేష్ నాయుడు అభిప్రాయపడ్డారు.

ఓటరు జాబితా పరిశీలన

విశాలాంధ్ర – గూడూరు : ఓటరు జాబితా స్పెషల్ క్యాంపె యిన్‌లో భాగంగా శనివారం గూడూరు పట్టణం లోని 49, 50వ పోలింగ్ బూత్ లను బీఎల్ఓ, బీఎల్ఏలతో కలసి మాజీ ఎమ్మెల్యే పాశింసునీల్ కుమార్ పరిశీ లించారు. గతంలో ఇచ్చిన అభ్యంతరాలు ఏవి చేయలేదని, వాటిని పూర్తి చేయాలని, అలాగేపోలింగ బూత్‌లోనూతన ఓటర్లను చేర్చమనిసూచించారు. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎంను కలసిన మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మగ్ధూమ్

విశాలాంధ్ర – గూడూరు : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషను వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. మగ్దూమ్ మొహిద్దీన్ శనివారం కడపలో మర్యాద పూర్వకంగా కలిశారు. డిప్యూటీ సీఎంను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మగ్దూమ్ మాట్లాడుతూ గూడూరు శాసన సభ్యులు వెలగపల్లి వరప్రసాద్ రావు ఆదేశానుసారం ఉప ముఖ్యమంత్రిని కలిశానన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయానికి పాటుపడాలని డిప్యూటీ సీఎం సూచించారన్నారు. మైనారిటీలకు అండ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

తుఫాను పట్ల జాగ్రత్తగా ఉందాం: కమిషనరు రమేష్ బాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఏర్పడిన 'మిచౌంగ్' తుఫాను పట్ల జాగ్రత్తగా ఉందామని శ్రీకాళహస్తి పురపాలక కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు సూచిం చారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశా రు. శ్రీకాళహస్తి ప్రాంతంలో 72గంటల పాటు తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించిందని ఈ సందర్భంగా రమేష్ బాబు గుర్తు చేశారు. ఈ తుఫానుతో శ్రీకాళహస్తి ప్రాంతంలో భారీ వర్షం పడే అవకాశం ఉందన్నారు. తుఫాను ముప్పు వెళ్లే వరకు మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది అందరూ అందుబా టులో ఉండేవిధంగా ఆదేశాలు జారీ చేశామన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ ప్రజలు అత్యవసర దృష్ట్యా నీటి సరఫరాలో ఎటువంటి అంతరం కలిగినా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. లలిత, (9000030436), పి. వి. శ్రీలత, అసిస్టెం ట్ ఇంజనీరు, వి. సాయి సింధు, అసిస్టెంట్ ఇంజనీరు (910092 9870)... శానిటేషన్ విభాగంలో శానిటరీ ఇన్స్పెక్టర్, ఈ.శ్రీని వాసులు(9000060797), బాల క్రిష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్ (8919351660)ను తెలియజే యాలని ఆయన కోరారు. అదేవి ధంగా పురపాలక సంఘంలో కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసి 24 గంటలు అధికారులు అందుబా టులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే కాల్ సెంటర్ అధికారులు ఎం. షర్మిలబేగం, షాజహాన్ (9908799039), కె. దివ్య హాసిని, మొహిద్దిన్ (8978219995), ఎం. శ్రీనివాసులు, షెహన్ షా(9885307 393)కు సమాచారం ఇవ్వాలని రమేష్ బాబు సూచించారు. పుర ప్రజలు ఈ సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మీ సహాయం మరువలేను

విశాలాంధ్ర- తిరుపతి : స్థానికరుయా హాస్పిటల్లో చికిత్స కోసం వచ్చిన శ్రీకాళహస్తి ఎన్టీఆర్ కాలనీ చెందిన ఆర్ముగం అనే రోగి హాస్పిటల్లో చికిత్స కోసం వచ్చి ఎక్స్రే వద్ద తన వద్ద ఉన్న పర్సనల్ వదిలేసి వెళ్లడంతో అతను పర్సులో ఉన్న అడ్రస్ ఆధా రంగా అతను ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి రుయా హాస్పిటల్ సిఎస్ఆర్ఎంఓ లక్ష్మణ్ నాయక్, హెల్త్ సూపర్వైజర్ కేఆర్. ప్రకాష్, సిబ్బంది అతనికి అందజేయడం జరి గింది. దీంతో రోగి ఆర్ముగం ఆనందం అంతా ఇంతా కాదు. మీ సహాయం మరువ లేనిదని తన వద్ద ఊరికి వెళ్లేందుకు కూడా డబ్బులు లేదని, చికిత్స కోసం వచ్చానని తెలియజేశారు.

భరద్వాజ పుష్కరిణి పవిత్రత కాపాడండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణ శివారులో ఉన్న భరద్వాజ పుష్కరి ణి పవిత్రత కాపాడాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శనివారం బీజేపీ నేతలతో కలసి లోబావిలోని పుష్కరిణి పరిశీలించారు. ఈ సందర్భంగా గరికపాటి రమేష్ బాబు మాట్లాడుతూ... భరద్వాజ పుష్కరిణి ఎంతో పవిత్రమైన పుష్కరిణిని అపరిశుభ్రంగా ఉంచ డం బాధాకరమన్నారు. గతంలో ఈ పుష్కరిణిలో ఋషులు, మహర్షులు స్నానాలు ఆచరించి శివయ్యను దర్శించుకునే వారిన్నారు. అయితే నేడు పుష్కరిణి అపరిశుభ్రంగా మారి దుర్గంధం వెదజల్లుతోందన్నారు. ఈ పుష్కరిణి శుభ్రపరిచి దర్శనానికి వచ్చే భక్తులు స్నానాలు చేసుకునే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాసు, అమర నాథ్, ఢిల్లీ, సుకుమార్ ,మోహన్ రావు, కిరణ్ మణి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి తోనే సుపరిపాలన : టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన మహాశక్తి పథకం గురించి టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి చింతలపాలెం పంచాయతీలో అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం తొమ్మిదవ క్లస్టర్ నందు చింతలపాలెం పంచాయితీలో నందు బాబు ష్యూరిటీ – భవిష్యత్తు కి గ్యారంటీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి ప్రజలను కలిసి మాట్లాడుతూ భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ అనే కార్యక్రమం ద్వారా మినీ మేనిఫెస్టోలో పొందుపరిచిన మహాశక్తి పథకం ద్వారా మహిళలకు జరిగే లబ్ధిని, యువతకు యువగళం నిరుద్యోగ భృతి, రైతాంగానికి అన్నదాత పథకం, బీసీల కొరకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర అంశాలను చంద్రబాబు నాయుడు ప్రజల కోసం ఈ సూపర్ సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. ఆనాడు చంద్రబాబునాయుడు అభివృద్ధిని సంక్షేమాన్ని సమపాళ్లలో ప్రజలకు అందించడం జరిగిందని చెప్పారు. కాబట్టి రేపు రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి తో పాటు బూత్ కన్వీనర్ వెంకటరత్నం, పార్టీ సీనియర్ నాయకులు డి.నాగేశ్వరరావు, గ్రామ నాయకులు సుధాకర్ యాదవ్, గుర్రం పోలయ్య, వెంకటయ్య, పుల్లయ్య, సునీల్, యువరాజ్, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర – గుడిపాల : గుడిపాల మండలం పేయనపల్లి బస్ స్టాప్ మలుపు వద్ద అజాగ్రత్తతో నడుపుతున్న రెండు టూవీలర్‌లు ఎదురెదురుగా ఢీ కొని ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి,ఈసాక్ 65 మొగరాళ్ళ పల్లి కరుణ 35 పేయనపల్లి లను వైద్య సేవలు నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

హమాలి యూనియన్ తిరుపతి జిల్లా
ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి
---- ఎన్.డి.రవి ----

విశాలాంధ్ర- తిరుపతి : హమాలీ యూనియన్ తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు నేడు బైరాగి పట్టెడ లో గల గంధమనేని శివయ్య భవన్లో జిల్లా మహాసభలు జరుగు తున్నట్లు ఈ మహాసభలు జయప్రదానికి జిల్లా నలు మూలల నుండి హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున కదలి రావాలి అని ఆయన పిలుపుని చ్చారు.ఈ జిల్లా మహాసభలు జిల్లాలో ఉన్న హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందని హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు సాధనకై పోరాట కార్యక్రమానికి రూపకల్పన జరుగుతుందని. పెరుగుతున్న ధరకు అనుగుణంగా పులి రేట్ల పెంపుకు సంబంధించి కూడా ఈ మహాసభల్లో చర్చించడం జరుగు తుందని. ఏఐటియుసి జిల్లా మహాసభలు డిసెంబర్ 17 18 19 తేదీల్లో శ్రీకాళ హస్తిలో జరుగుతున్నాయి.వాటి విజయవంతానికి హమాలీ యూనియన్ చేయవలసిన కృషి. జిల్లా మహాసభలలో హమాలీ యూనియన్ సమస్యల పై ఏ ఏ తీర్మానాలు చేయాలి అన్న అంశాలు .జిల్లా నూతన సమితి ఏర్పాటు ఈ మహాసభల్లో నిర్ణయం చేయడం జరుగుతుందని ఈ మహాసభల విజయవంతానికి హమాలీ కార్మికులందరూ పెద్ద ఎత్తున కదలి రావాలి అని ఆయన పిలుపునిచ్చారు

దుబాసి గోపినాథ్‌కు నివాళులు అర్పించిన పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి పట్టణం పాతపేట గ్రామానికి చెందిన దుబాసి గోపినాథ్ (విశ్రాంత డిఎఫ్ ఓ) మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజ కవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, నాయకులతో కలిసి దుబాసి గోపినాథ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. అనంతరం చంద్రగిరి కొత్తపేటకు చెందిన మోసూరు బాబు కుమారుడు మోసూరు కిరణ్ కుమార్ రాయల్ మృతి చెందిన విషయాన్ని తెలు సుకున్న నాని నాయకులు తో కలిసి కిరణ్ కుమార్ రాయల్ పార్థీ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. నానితో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పల్లి నేని సుబ్రహ్మ ణ్యం నాయుడు, దుబాసి రామ్మూర్తి, జయచంద్ర రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధిలో లోక ఫౌండేషన్

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని లోక ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసజి పేర్కొన్నారు. వరద య్యపాలెం మండలం బత్తులవల్లం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లోక ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరదా పట్టలు అన్వేష్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు పరమేశ్వరయ్య మాట్లాడుతూ. స్టడీ అవర్ సమయంలో విద్యార్థులు నేలపై కూర్చోవడం ఇబ్బందికరంగా ఉందని లోకా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజి ని కోరడ ంతో వెంటనే లోక ఫౌండేషన్ స్పందించి విద్యార్థులకు పరదా పట్టలు అందించడం జరిగింది గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఎంతో ప్రతిభ దాగి ఉంటు ందని, లోక ఫౌండేషన్ సేవలు అభినందనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతతో కూడిన ఓటరు జాబితా సిద్ధం చేయండి
---- తహసిల్దార్ శిరీష ----

విశాలాంధ్ర - చంద్రగిరి: స్వచ్ఛతతో కూడిన ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తహశీల్దార్ శిరీష బూతెవెల్ ఆఫీసర్లను ఆదేశించారు. జాతీయ ఎన్నికల కమీషన్ డిశంబర్ 2, 3 తేదీలలో దేశ వ్యాప్తంగా "ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన" కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని నరశింగాపురం, జడ్పీ హై సూల్లోని పోలింగ్ కేంద్రాన్ని శనివారం తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ స్పెషల్ క్లైమ్లు స్వీకరించాలన్నారు. మీ పోలింగ్ కేంద్రం పరిధిలో చనిపోయిన వారి పేర్లు, వలస వెళ్ళిన వారి పేర్లు, అనర్హుల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వుండకూడన్నారు. అర్హత వున్నప్పటికీ ఓటరు జాబితాలో పేరు లేని వారి నుండి ఫారం 6 తీసుకోవాలన్నారు. అదేవిధంగా అనర్హులైన వారి పేర్లు ఏదైనా చిరునామాతో చేర్చబడినట్లయితే వెంటనే సదరు యజమాని నుండి ఫారం-7 తీసుకుని తొలగించాలన్నారు. ఈ రెండు రోజులు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వాస్తవ రూపమైన ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. ఈ క్రమంలో గ్రామస్తుల నుండి 5 క్లైమ్లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ విజయ్, మహిళా పోలీసు కె. లైలా, తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు : ఏఐటియుసి

విశాలాంధ్ర- తిరుపతి : వీధి వ్యాపారుల వ్యతిరేక విధానాలపై ఏఐటీయూసీ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ అన్నారు. శనివారం ఉదయం 11 గంట లకు స్థానిక బైరాగి పట్టెడ ఆర్చ్ వద్ద వీధి వ్యాపారుల సంఘం ఆధ్వర్యం లో ఏఐటియుసి తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధా కృష్ణ, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్ శివకుమార్ పాల్గొ న్నారు. అనంతరం వాళ్ళ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అను సరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై గల్లీ నుండి ఢిల్లీ దాకా రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తూ 104 సంవత్సరాల చరిత్ర కలిగిన సంఘం ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీ యూసీ) అన్నారు. తిరు పతి నగరంలో వీధి వ్యాపారుల పట్ల అనేకసార్లు మున్సిపల్ అధికారులు దాడులు చేస్తున్న సందర్భంలో వ్యాపారులకు అండగా ఏఐటీయూసీ ఎర్రజెండా తోడుగా ఉన్నదని తెలి యజేశారు. రోజువారి వ్యాపారుల నుండి గేట్ పేరుతో ఇష్టాను సారంగా వసూలు చేస్తున్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకో వాలని అనేకసార్లు పోరాటాలకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. నిత్యం వీధి వ్యాపారు లకు అండగా ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఏఐటీయూసీ ఎర్రజెండా కీలక పాత్ర పోషించిం దన్నారు. జిల్లాలు ఏర్పడిన తర్వాత మొదటిసారిగా శ్రీకాళహస్తిలో 17,18,19 తేదీల్లో ఏఐటియుసి తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభలకు వీధి వ్యాపారులు తిరుపతి నుండి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కరపత్రాలు ఆవిష్క రణ కార్యక్రమం లో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీ యూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి. రవి, బిల్డింగ్ వర్కర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నదియా, ఏఐవైఎఫ్ రామకృష్ణ,వీధి వ్యాపారుల సంఘం నగర కార్య దర్శి ఎం.శ్రీనివాసులు,సుధాకర్,భాష,కాంచనమ్మ,లక్ష్మి,రాం మూర్తి,ఆటో యూనియన్ నాయకులు సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర- సత్యవేదు:సత్యవేడు నియోజకవర్గ స్థాయి ఎలక్ట్రా నిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని శనివారం ఏర్పాటు చేశారు. నియోజకవర్గ కేంద్రంలో శనివారం నియోజక వర్గస్థాయి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏర్పాటు చేశారు.నియోజకవర్గస్థాయి ఎలక్ట్రాన్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులుగా వరదయ్యపాలెంకు చెందిన ఎస్వీ నహీం(ఎస్వీవి)గౌరవ అధ్యక్షులుగా విజయరెడ్డి, ఉపాధ్యక్షులుగా మాణి క్యం రెడ్డి, విజయ్ కుమార్, జనరల్ సెక్రెటరీగా సురేష్, (హెచ ఎం టీవీ) సంయుక్త కార్యదర్శులుగా శరవణ,ప్రశాంత్, కోశాధి కారిగా పవన్,అధికార ప్రతినిధిగా సలీం (ఏబీఎన్) ఎన్నిక కాగా సభ్యులుగా అయ్యప్ప,రాజా ,కార్తీక్,అశోక్,సుబ్బు ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నయీ మ్ మాట్లా డుతూ నియోజకవర్గంలోని వీడియో జర్నలిస్టులను అందరిని ప్రస్తు తం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రెస్ క్లబ్లో చేర్చు కోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావ ధిగా ఏర్పాటు చేసిన ఈప్రెస్ క్లబ్లో విధం గా నియోజక వర్గంలోని ప్రజలు తమ సమస్యలను ప్రెస్క్లబ్ ద్వారా ప్రభు త్వ దృష్టికి తీసుకువెళ్లవచ్చని తెలిపారు.జనరల్ సెక్రెటరీ సురేష్ మాట్లా డుతూ నియోజకవర్గంలోని ఆయా మండలాలలోని వీడియో జర్నలిస్టులు అందరూ ఒకే వేదికపై రావాలని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేశామని దీని ద్వారా జర్నలిస్టుల సమస్యల్ని పరిష్కరించుకుంటామని తెలిపారు.

టిడిపి సానుభూతి ఓట్లను తొలగించేందుకు వైసిపి కుట్ర
--- పులివర్తినాని ---

విశాలాంధ్ర - రామచంద్రాపురం : తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లను తొలగించేందుకు వైసిపి పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని చిత్తూరు పార్లమెం టరీ జిల్లా పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. శనివారం మండల పార్టీ నాయకులతో కలిసి పులివర్తినాని తాసిల్దార్ చిన్న వేంకటేశ్వర్లును కలసి విన్నవించారు తాసిల్దార్ స్పందిస్తూ మీకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూస్తామని చెప్పారు పులివర్తినాని నాని మాట్లాడుతూ న్యాయం జరగకపోతే మా పార్టీ సానుభూతి పరుల ఓట్లను ఓట్లు తొలగిస్తే పెద్దయె త్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లా డుతూ మండలంలోని ఎన్ ఆర్ కమ్మపల్లి, కమ్మకండ్రిగ, మిట్టకండ్రిగ, పంచాయ తీల్లోని తెలుగుదేశం పార్టీకి సానుకూలంగా ఉన్న కొన్ని గ్రామాల్లో మా ఓట్లను కొత్తగా వచ్చిన బిఎల్ఓలు వైసిపి నాయకులు తో కలిసి తొలగించేందు పెద్ద కుట్ర పందుతున్నారన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ కి మెజారిటీ ఉన్న గ్రామాలలోని ఓట్లను దూరంగా ఉన్న వేరే గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు మారుస్తున్నారన్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని దొంగ ఓట్లు కలిగిన నియోజకవర్గం చంద్రగిరి నియోజక వర్గం అన్నారు. మా సానుభూతిపరుల ఓట్లను తొలగించిన, వేరే పోలింగ్ కేంద్రా లకు మార్చిన ఆందోళన పెద్దయెత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, నాయకులు కొడవటిగంటి అర్జున్ నాయుడు,జేడి జగన్, కొట్టే గిరిధర్ రెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, కొల్లంగుంట మునిరామిరెడ్డి, సాయి ప్రతాప్ రెడ్డి, ధనుంజయ నాయుడు, రేణు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్యజిల్లా విద్యాశాఖాధికారిచే
విశ్వం సైనిక్,నవోదయ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక వరదరాజనగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు సైనిక్,నవోదయ మరియు మిలిటరీ స్కూల్స్ ప్రవేశ పరీక్షకు స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డా.ఎన్.విశ్వనాథ్ రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి,ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు బాలా జీ చేతుల మీదుగా ఆవిష్కరించబడింది.ఈ కార్యక్రమంలో విద్యాశా ఖాధి కారి పురుషోత్తం మాట్లాడుతూ విశ్వం విద్యా సంస్థల యాజమాన్యం విద్యా ర్థులకు స్కూల్ సిలబస్‌తో పాటు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తు ఉత్తమ ఫలితాలను సదిస్తున్నందుకు అభినందించారు. ఈ సందర్భంగా డా.ఎన్. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ జాతీయ స్థాయి సైనిక్,నవోదయ,మిలిటరీ స్కూల్స్,వంటి పోటీ పరీక్షలకు సిద్ధమ వుతున విద్యార్థిని విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించడానికి మరియు ఉత్తమ ర్యాంకులు సాధించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గత 33 సంవత్సరాలుగా సంచలన ఫలితాలు సాధించి రికార్డులు తిరిగి రాయడం తమ విద్యార్థుల ఫలితాలలో సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తుకు బంగారుబాటలు వేస్తూ విద్యే ప్రథమ ధ్యే యంగా బోధిస్తున్నటువంటి అధ్యాపక బృందానికి విద్యార్థినీ విద్యార్థుల తల్లి దండ్రులకు సంస్థ అధినేత కృతజ్ఞతలు తెలియజేశారు. స్ఫూర్తిదా యకమైన విద్యను అందిస్తూ విజయ సాధనకు తోడ్పడటం "విశ్వం" విద్య సంస్థలకు సాధ్యం అని తెలియజేశారు.మరిన్ని వివరాలకు 86888 88802 / 03, 9399976999 నంబర్లకు సంప్రదించవచ్చు అనారు.

తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

కంట్రోల్ రూమ్ నంబరు:9491077046 : తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: బంగాళాఖాతంలో ఏర్పడ్డ 'మిచౌంగ్' తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తొట్టంబేడు తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి సూచించారు. తుఫాను బాధితుల కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూము ఏర్పాటు చేశామన్నారు. తుఫాను బాధితులు 9491077046 ఫోన్ నంబరులో సంప్రదించాలని సుధీర్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. చెన్నై - నెల్లూరు మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉందన్నారు. ఈ తుఫాను పడమట దిశగా మారితే తూర్పు మండలాలపై అధిక ప్రభావం ఉంటుందన్నారు. మిచౌంగ్ తుఫాను ప్రభావం ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ఉంటుందన్నారు. తొట్టంబేడు మండలంలో ఇప్పటికే వర్షం కురుస్తోందని... తుఫానుతో భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. తుఫాను కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని లోతట్టు ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. పెట్రోలు బంకులో డీజల్, పెట్రోల్ అత్యవసర పరిస్థితుల్లో స్టాక్ ఉండేలా చూడాలన్నారు. గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెరువులు, వాగులు, వంకల వద్ద సిబ్బంది నియమించి పర్యవేక్షిస్తామన్నారు. పునరావాస కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూస్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే కంట్రోల్ రూమ్ నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

వాలంటీర్ టి. చిరంజీవి అంత్యక్రియలు

విశాలాంధ్ర -సదుం : సదుం మండలం చెరుకువారిపల్లె పంచాయతీ ఉప్పరపల్లెకు చెందిన వాలంటీర్ తాటిచెర్ల చిరంజీవి బ్లడ్ కాన్సర్ తో మరణించారు. ఆయన అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చిన సదుం జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, మంత్రివర్యుల వ్యక్తిగత సహాయకులు మురళీ కృష్ణా రెడ్డి, చైర్మన్ తిమ్మారెడ్డి, వైసీపీ యువనా యకులు పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ సదుం మండల ఇంచార్జి ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ ఐశ్వర్య, నాయకులు యాదవేంద్ర రెడ్డి, బొమ్ముల్ రెడ్డి,మునిరాజ, రమేష్, జీవి రమణ వీరు చిరంజీవి కుటుంబ సభ్యులను ఓదార్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మేము చూసుకుంటాము అని ధైర్యం చెప్పడం జరిగింది.

ఎస్సీలను దగా చేసిన వైసిపి ప్రభుత్వం : టిడిపి

విశాలాంధ్ర -చిత్తూరు: ఎస్సీలను అన్ని విధాలుగా వైసీపీ ప్రభుత్వం మోసగించిందని టిడిపి నేతలు ఆరోపించారు. శనివారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ఎస్సీ శంఖారావాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన ఘనత ఈ ప్రభుత్వాని కె దక్కిందన్నారు. నేడు రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలపై హత్యలు ,దాడులు ఎక్కువ అయిపోయాయని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వాని దే నన్నారు . ఎస్సీ ఎస్టీలను మోసగిస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించే ఘనత ఒక తెలుగుదేశం పార్టీ దేనని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ఎస్సీలు చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు ,టిడిపి నేతలు చంద్రప్రకాష్, కటారి హేమలత, పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ మురళీమోహన్ ,పీటర్ సి ఆర్ రాజన్ ,దేవ సుందరం ,మోహన్ రాజ్, కోదండయ్య, మేషక్ ,సప్తగిరి ప్రసాద్ తదితర నేతలు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట ఉజ్వల భవిష్యత్ బాబు తోనే సాధ్యం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : ఆంధ్ర రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు మాజీ సీఎం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని టిడిపి యూనిట్ ఇన్చార్జ్ పిఎస్ రఘునాథ నాయుడు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రాము లు అన్నారు. గంగాధర నెల్లూరు మండలంలోని పాచిగుంట గ్రామంలో శనివారం బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పలువురు టిడిపి నేతలు కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మోహన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం, కొత్త ఓటర్ల నమోదు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ తో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన సందర్భంగా నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని సూచనలు చేసినట్లు తెలియజేశారు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఇంటింటా విధిగా నిర్వహించాలని, ఆన్లైన్ నందు నమోదు చేయడం వేగవంతం చేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుపై, టీడీపీ సానుభూతి పరుల ఓట్ల తొలగింపులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు అధికార వైసీపీ యంత్రాంగం దొంగ ఓట్ల చేర్పులు చేసే అవకాశం ఉందని, టీడీపీ సానుభూతిపరుల తొలగింపు చేసే అవకాశం ఉందని టీడీపీ బూత్ లెవల్ ఏజెంట్ల ద్వారా సునిశితంగా వాటిని పరిశీలించాలని తెలిపినట్లు తెలియజేశారు.

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడండి

దొంగ, బోగస్ ఓట్లను ఏరి వేయండి: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: నిష్పక్షపాతంగా ఓటర్లు జాబితా సిద్ధం చేయాలని బిఎల్వోలను తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కోరారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం రెండు రోజుల ప్రత్యేక శిబిరాలు ప్రారభించింది. ఇందులో భాగంగా శనివారం పలు పంచాయితీలలో పర్యటించిన పులివర్తి నాని ఓటర్లు జాబితా పై బిఎల్వోలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో రెండు రోజుల పాటు ఓటర్లు జాబితా వెరిఫికేషన్ జరుగుతుందని చెప్పారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ బూత్ స్థాయి అధికారులు ముసాయిదా ఓటర్ల జాబితాలతో అందుబాటులో ఉంటారని చెప్పారు. వారితో పాటు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏ) కూడా అక్కడే ఉంటారన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఒక్కరూ నేరుగా అక్కడికి వెళ్లి ఓటర్ల జాబి తాలు పరిశీలించుకొని క్లెయిమ్లు, అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని తెలిపారు. ఓటర్ల జాబితాలో మీవి, మీ కుటుంబ సభ్యుల పేర్లున్నాయో లేదో చూసు కోవచ్చన్నారు. లేకపోతే ఎందుకు తొలగించారో అడగవచ్చని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా తొలగిస్తే అక్కడే అవసరమైన పత్రాలు సమర్పించి మళ్లీ ఓటు హక్కు పునరుద్ధరిం చుకోవచ్చని సూచించారు. మీ ఇంటి నంబరు, చిరునామాతో మీకు సంబంధం లేని వ్యక్తుల పేర్లు ఓటర్లుగా నమోదై ఉంటే ఆ వివరాల్ని బిఎల్వో దృష్టికి తీసుకొచ్చి తొలగించమని చెప్పొచ్చన్నారు. మీ ఇంట్లోని కొందరి ఓట్లు ఒక పోలింగ్ కేంద్రం పరిధిలోనూ మరికొందరివి మరో కేంద్రం పరిధిలో ఉంటే వాటిని ఒకే చోటకు చేర్చాలంటూ దరఖాస్తులు చేయవచ్చని తెలిపారు. కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నా సరే జాబితాలో మీ పేరు చేర్చకపోతే ఆ విషయం ప్రశ్నించి ఓటు పొందే అవకాశం ఉంటుందన్నారు. మీ గ్రామ ఓటర్ల జాబితాలో మృతుల పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన వారి పేర్లూ అలాగే కొనసాగిస్తుంటే వాటిపై అభ్యంతరం తెలపవచ్చని పేర్కొన్నారు. ఒకే

పోలింగ్ కేంద్రాల శిబిరాలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-సదుం: సదుం మండలంలో ఓటు నమోదుకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల ను పగడ్బందీగా నిర్వహించాలని అందిన ప్రతి క్లైయిమ్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ సదుం మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో గల క్లైయిమ్ లనుమరియు పోలింగ్ కేంద్రాల లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... డిసెంబర్ 2 ,3 తేదీల్లో పోలింగ్ కేంద్రాలలో నిర్వహించే ప్రత్యేక శిబిరాలలో బిఎల్ఓలు ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పనిసరిగా ఉండి అందిన అభ్యర్థన లను స్వీకరించాలన్నారు. డిసెంబర్ 9వ తేదీ లోపు పెండింగ్ దరఖాస్తులను పూర్తిగా పరిష్క రించాలని తెలిపారు. ఓటరు గా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకొనేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఫుట్ ఓవర్ బ్రిడ్జీ

మయూరి శ్యామ్ యాదవ్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రైల్వే జంక్షన్ లో గూడూరు ఒకటో పట్టణం నుడి రెండో పట్టణం వైపు వెళ్ళేందుకు ఏర్పాటుచేసిన రైల్వే ఫుట్ ఓవర్ వంతెన ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని డీఆర్ యుసిసి సభ్యులు మయూరి శ్యామ్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన గూడూరులోని రైల్వేస్టేషన్ ను పరిశీ లించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. రైల్వే స్టేషన్లో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి స్పందించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించి ప్రమాదాలను నివారించాలి

విశాలాంధ్ర- నాయుడు పేట : వర్షాలు కురుస్తున్న ప్రస్తుత నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించి ప్రమాదాలను నివారించాలని నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈ సిహెచ్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో వర్షాలు గాలులు,వల్ల రైతులకు సంబంధించిన కొందరి కరెంట్ మోటార్లు మునిగి వుంటాయని,స్టార్టర్స్, డబ్బాలు తడిసివుంటాయని,సర్వీసెస్ వైర్స్ డామేజెస్, అవుతాయని,స్తంబాలు పడిపోవచ్చు, వైర్స్ తెగిపోవచ్చు,కావున వాటిని ముట్టుకొనే ప్రయత్నం కాని, దగ్గరకు వెళ్లే ప్రయత్నం కాని చేయకూడ దాన్నారు. ఆక్వా రైతులు, ఏరియేటర్స్ ను ముట్టుకోనరాదన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. అలాగే ఇళ్లకు సంబందించిన సర్వీస్ వైర్లు,వాటితో వెలాడే ఇనుప తీగలను,కరెంట్ స్తంభాలను, ఇనుప స్తంభాలను,లైన్స్ మీద చెట్టు కొమ్మలను ముట్టుకొనే ప్రయత్నం చేయకూడదని తెలిపారు. ఇంట్లో నుండి బయటకు వచ్చేటప్పుడు, వాహనాలలో వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే తడిచేతులతో ఇంట్లోని స్విచ్ బోర్డులను ముట్టుకోకూడదాన్నారు. విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందువల్ల విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగి ఉన్న, పోల్స్ పడిపోయిన వెంటనే ,మీ లోకల్, లైనయిన్స్పెక్టర్,లైన్ మాన్, సబ్ స్టేషన్స్,ఏ ఇ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. లేక 1912 కు ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరారు.

శాశ్వత ఉద్యోగ, ఉపాధి హక్కులకై ఉద్యమించాలి

-పీడీఎస్‌యూ రాష్ట ఉపాధ్యక్షులు వినోద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా... ఉద్యోగ, ఉపాధి హక్కుల కోసం ఉద్యమించాలని పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వినోద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభ శ్రీకాళహస్తిలో శనివారం నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య వక్తగా హాజరైన వినోద్ మాట్లాడుతూ... కేంద్రంలో మోదీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యావిధానం-2020 విద్యా రంగాన్ని కార్పొరేటీకరణ చేయడంతో పాటు రాష్ట్రాల ఫెడరల్ హక్కులను కాలరాస్తోందన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల ఊసే లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, రైల్వే, విమా నాశ్రయాలు, ఓడరేవులు, బొగ్గు గనులు అమ్మేస్తున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి తలమానికమైన విశాఖ ఉక్కును సైతం తెగ నమ్ముతున్నారన్నారు. 32 మంది బలిదానాలతో... 67 మంది ప్రజా ప్రతినిధుల రాజీనామాలతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. వెయ్యి రోజులకు పైగా ఆందోళన చేస్తున్న విశాఖ ఉక్కు కార్మికులకు పీడీఎస్ యూ అండగా నిలుస్తోందన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా కేజీ నుంచి పీజీ వరకూ విద్యా వ్యవస్థ సంక్షోభంలో కూరుకు పోయిందన్నారు. ప్రపంచ బ్యాంకు విధానాలు కారణంగా పాఠశాలలను విలీనం చేయడంతో పాటు, టీచర్ పోస్టులను రద్దు చేస్తున్నారన్నారు.

ఉచిత స్వర్ణబిందుప్రాసనకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : మండలంలోని బత్తల వలంలో వెలసిన ఏకం ఆలయ ప్రాంగణంలో ఏకం నిర్వాహకులు 200మంది పిల్లలకు ఉచితంగా స్వర్ణబిందు ప్రాసన పంపిణీ చేశారు. పిల్లల్లో రోగనిరోధకశక్తిని పెంచడానికి, జ్ఞాపకశక్తి శారీరక మానసిక వికాసానికి లోకా ఫౌండేషన్ నిర్వాహకులు సామాజిక సేవాదృక్పథంతో స్వర్ణబిందుప్రాసన చేపట్టారు. ప్రతి నెల లాగే ఈ నెల శనివారం 2వ తేదీ పుష్యమీ నక్షత్రం సందర్భంగా ఈ స్వర్ణబిందు ప్రాసన ఉచిత పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.. మండల పరిసర ప్రాంతాల నుంచి విశేషంగా పిల్లాపాపలతో తరలి వచ్చారు. పిల్లలందరికీ స్వర్ణ బిందుప్రాసన మందును అందజేశారు.

శివయ్య సేవలో 120మంది విదేశీయులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరుని శనివారం జర్మనీకి చెందిన పరమహంస విశ్వానంద స్వామి, (ఫ్రాన్స్, మారిషస్, ఇటలీ, ఆస్ట్రేలియా దేశస్తులు 120మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ అధికారులు వీరికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. మొదట వీరికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక దర్శనం చేయించారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేద పండితులచే ఆశీర్వాదం ఇప్పించారు. ప్రతి ఒక్కరికి కండువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా విదేశీయులు మాట్లాడుతూ హిందుత్వంలో ఉన్న సాంప్రదాయానికి ఆకర్షితులై తామందరం భారత దేశంలో వివిధ దేవాలయాలు సందర్శిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఈవో కేవీఎస్ రామారావు, మూర్తి స్వామి, చిన్న రావు తదితరులు పాల్గొన్నారు.

బూరగ మండలో వై ఏపీ నీడ్స్ జగన్

విశాలాంధ్ర -సదుం : సదుం మండలంలో వై ఏ పి నీడ్స్ జగన్ కార్యక్రమం బూరగమంద గ్రామం కొత్తవడ్డి పల్లిలో శనివారం జరిగింది, ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొని వైసీపీ ప్రభుత్వం లో జగన్ అన్న మరియు మన పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కొత్త వడ్డీపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు.

కేంద్ర పథకాలు ప్రజలకు చేరాలి

విశాలాంధ్ర - పాలసముద్రం: కేంద్రం ప్రజల కోసం రైతుల కోసం అందిస్తున్న పథకాలు రైతులకు చేరాలని జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు అన్నారు. శనివారం నాడు వికసిత్ సంకల్పయాత్ర లో భాగంగా శనివారం నాడు ఎస్ కె ఆర్ పురం పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే సాధికారత

విశాలాంధ్ర-కార్వేటినగరం: సామాజిక సాధికారతను ఆచరణలో చూపిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని మండల పార్టీ కన్వీనర్ శేఖరరాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని కొల్లగుంట సచివాలయంలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ దివ్య, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వైపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి గ్రామాల్లో విశేష స్పందన లభిస్తోందని తెలిపారు.అనంతరం కొల్లగుంట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాధరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పురంధర్.మాజీ సర్పంచ్ మునికృష్ణ మాజీ సింగిల్విండో డైరెక్టర్ సుబ్రమణ్యం, గాంధీ. అయ్యప్ప, ఈవోపీఆర్డీ లక్ష్మీపతి, కార్యదర్శి లోకేష్, పలువురు వైఎస్సార్సీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

తుఫాన్ తీవ్రత పై ప్రజలను అప్రమత్తం చేయాలి

గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య

విశాలాంధ్ర - గూడూరు : నెల్లూరు, తిరుపతి జిల్లాలకు పొంచి ఉన్న మిచాంగ్ తుఫాను తీవ్రతపై ప్రజలను అన్ని శాఖల అధికారులు అప్రమత్తం చేసి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య సూచించారు. శనివారం గూడూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి గురవయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ముందుగా ఎంపీపీ అన్ని శాఖల అధికారులతో శాఖల వారీగా ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు తుఫాన్ ప్రభావానికి గ్రామీణ ప్రజలకు ఆహారం, విద్యుత్, నీటి సరఫరా, పారిశుద్ధ్యం కల్పనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలకు కృషి చేయాలని సూచించారు. ఈ సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ ఇంద్రాణి, ఎంపీటీసీలు మంజుల, సర్పంచ్ లు, అధికారులు, పంచాయితీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా తయారు చేయండి

దొంగ, బోగస్ ఓట్లను ఏరి వేయండి...!!

టీడీపీ మండల కార్యదర్శి భాస్కర్

విశాలాంధ్ర-నారాయణవనం:స్థానిక మండల కేంద్రంలోని నారాయణ వనం తాసిల్దార్ కార్యాలయంలో టిడిపి మండల కార్యదర్శి భాస్కర్ ఓటర్ల జాబితాలో ని జరిగిన అవకతవకలను సరిచేసి ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా తయారీ కోసం తాసిల్దార్ బి ఎల్ ఓ వీఆర్వోలతో చర్చించారు.నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని బిఎల్వోలను తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి భాస్కర్ కోరారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం రెండు రోజుల ప్రత్యేక శిబిరాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా శనివారం పలు పంచాయితీలలో పర్యటించిన భాస్కర్ ఓటర్ల జాబితా పై బిఎల్వోలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో రెండు రోజుల పాటు ఓటర్ల జాబితా వెరిఫికేషన్ జరుగుతుందని చెప్పారు. వారితో పాటు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏ) కూడా అక్కడే ఉంటారన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఒక్కరూ నేరుగా అక్కడికి వెళ్లి ఓటర్ల జాబి తాలు పరిశీలించుకొని క్లెయిమ్స్, అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని తెలిపారు . ఓటర్ల జాబితాలో మీవి, మీ కుటుంబ సభ్యుల పేర్లున్నాయో లేదో చూసు కోవచ్చన్నారు. లేకపోతే ఎందుకు తొలగించారో అడగవచ్చని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా తొలగిస్తే అక్కడే అవసరమైన పత్రాలు సమర్పించి మళ్లీ ఓటు హక్కు పునరుద్ధరించుకోవచ్చని సూచించారు. మీ ఇంటి నెంబరు, చిరునామాతో మీకు సంబంధం లేని వ్యక్తుల పేర్లు ఓటర్లుగా నమోదై ఉంటే ఆ వివరాల్ని బిఎల్వో దృష్టికి తీసుకొచ్చి తొలగించమని చెప్పొచ్చన్నారు. ఒకే వ్యక్తి పేరిట ఒకటికి మించి ఓట్లు ఉంటే ఆ వివరాలు బిఎల్వోల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.అక్రమాలు, అవకతవకలు, లోపాలు గుర్తించినా వాటిపై తగిన దరఖాస్తులు ఇవ్వాలన్చి సరి చేసుకోవాలని సూచించారు.ఓటర్ల జాబితాలో ఏ సమస్య ఉన్నా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ పరిష్కారించాల్సిన బాధ్యత బిఎల్వోల దే నని స్పష్టం చేశారు.ఆయా పంచాయితీల్లో గుర్తించిన దొంగ, బోగస్ ఓట్లు ఏరివేయాల్సిన బాధ్యత బిఎల్వోల దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎన్ భాస్కర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ కందస్వామి నాయుడు ఏ.హరి. కీలగరం మాజీ సర్పంచ్ కే. పద్మనాభం తదిరులు పాల్గొన్నారు.

క్రికెటర్ అవినాష్కు అభినందన

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణానికి చెందిన వికలాంగ యువకుడు అవినాష్ జాతీయ క్రికెట్ జట్టులో స్థానం సంపాదించడం గర్వంగా ఉందని వైసీపీ సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి అన్నారు. గూడూరు పట్టణంలోని డీఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో శనివారం రోటరీ క్లబ్ సభ్యులు క్రికెటర్ అవినాష్కు అభినందన సభ నిర్వహించారు. రొటేరియన్లు అవినాష్ను ఘనంగా సన్మానించారు.

టీడీపీకి కీలపట్లలో అపూర్వ ఆదరణ

విశాలాంధ్ర - గంగవరం : మండలంలోని కీలపట్ల పంచాయితీలో శనివారం జరిగిన భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో పసిపిల్లల నుంచి పండు ముసలి వారి వరకు ఆట పాటలు, డాన్స్ లతో మాజీ మంత్రి అమరనాధ రెడ్డి కి అపూర్వ స్వాగతం తెలియజేసి రాబోయే ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపిస్తామని గంగవరం మండలం కీలపట్ల పంచాయతీ పరిధిలో నీరాజనాలు తెలియజేసారు. ఆయన కీలపట్ల పంచాయతీ పరిధిలోని బండమీద జరారిపల్లి, కిలపట్ల, హరిజనవాడ, యానాది కాలనీ, కురపల్లి, మాదిగ పల్లి, నల్లసాన పల్లెలలో ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు.

చింత చెట్టును ఢీకొన్న లారీ.. తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - చౌడేపల్లి : చింత చెట్టును లారీ ఢీకొని ఎలాంటి ప్రమాదము సంభవించకుండా డ్రైవర్కు స్వల్ప గాయాలతో బయటపడిన సంఘటన శనివారం చౌడేపల్లిలో చోటుచేసుకుంది. చౌడేపల్లి పుంగనూరు ప్రధాన రహదారిలో చౌడేపల్లి వైపు కోళ్ల దానాను తీసుకొని వస్తున్న లారీ పెద్ద ఎల్లకుంట్ల మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో చిత్తూరు వ్యాపారస్తుడికి చెందిన లారీ డ్రైవర్ ప్రభు(30)కు గాయాలయ్యాయి. గాయపడ్డ డ్రైవర్ను స్థానికులు 108 సేవలు ద్వారా పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కొల్లాగుంట సచివాలయం ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం :మండల పరిధిలో కొల్లాగుంట సచివాలయం పరిధిలో ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జగనన్న ప్రభుత్వంలో అందిన పథకాలపై మండల కన్వీనర్ శేఖర్రాజు, చైర్మన్ లోకానాధ రెడ్డి, సవివరంగా వివరించారు. మండల కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచి మునికృష్ణయ్య సభను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం డిస్ప్లే బోర్డును సర్పంచి దివ్యగాంధి, ఎంపీటీసీ శ్రీనివాసులు, ఎంపిడిఓ ఆవిష్కరించారు.అనంతరం 10 గృహాలను జేసీఎస్ కన్వీనర్ పురంధర్, నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారదులు, వాలంటీర్లతో కలిసి సందర్శించారు.ఈకార్యక్రమంలో ఎంపిడివో మురళీ,లక్ష్మీపతి, సచివాలయం కన్వీనర్లు సుబ్బారావు, అయ్యప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సచివాలయ సిబ్బంది, గృహసారదులు, వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వ్యక్తిగత గొడవలతో హత్యాయత్నం

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలం లోని ఏ ఎస్సై మునివేలు కథనం మేరకు 01.12.2023 న రాత్రి 10.30 గంటలకు, చిత్తూరు జిల్లా, గుడిపాల మండలం, కమ్మతి మ్మపల్లి హరిజన వాడ, కమ్మతిమ్మపల్లి ట్యాంక్ సమీపంలో హత్యా యత్నం జరిగింది మరియు 02.12.2023న సాయంత్రం 4.00 గంటలకు చిత్తూరు జిల్లా గుడిపాల మండలం కమ్మతిమ్మపల్లి హరిజన వాడ కమ్మతిమ్మపల్లికి చెందిన నిందితుడు జయవేల్కు ఫిర్యాదుదారు ఆర్.శరవణ పొట్టపై కత్తితో తీవ్ర రక్తస్రావమైంది, జి.రాజేంద్ర కుమారుడు వయస్సు: 29 సంవత్సరాలు, కమ్మతిమ్మపల్లి హరిజన వాడ కమ్మతిమ్మపల్లి, గుడిపాల మండలం, చిత్తూరు జిల్లా, చిన్నపాటి గొడవల కారణంగా, ఫిర్యాదుదారు ఇంటికి తిరిగి వచ్చారు, తరు వాత బంధువులు గాయపడిన వారిని చికిత్స కోసం108 అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఏ. ఎస్సై పేర్కొన్నారు.

బకాయిలు చెల్లించేవరకు పోరాటం

షుగర్ ఫ్యాక్టరీ ఎదుట ధర్నాలో రైతుల డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగిరి నియోజకవర్గంలోని ఉన్న నిండ్ర మండలంలోని నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు తోలిన రైతులకు రైతులకు చెల్లించాల్సిన బకాయిలు 36 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించే వరకు పోరాటం కొనసాగుతుందని చెరుకు రైతుల సంఘం ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ వద్ద నేడు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు రైతుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ ,ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్దన్ పాల్గొని విలేకర సమావేశంలో ఆయన మాట్లాడారు. నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన రూ.36 కోట్లను గత నాలుగు సంవత్సరాలుగా చెల్లించకపోగా నేడు ఫైనాన్స్ కంపెనీని అడ్డుపెట్టుకొని వేలం వెయ్యనికుంట అడ్డుకొంటూ ఈరోజు కోర్టు ద్వారా కమిషన్ తీసు కోరావడం దారుణమని విమర్శిం చారు.కోర్టు కమి షన్ను గో బ్యాక్ కమి షన్ అంటూ రైతు లకు బకాయిలు చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు కోర్టు కమిషన్ను అడ్డుకోవడంతో ఉద్రిత్త వాతావరణం ఏర్పడింది. ఇంతలో స్థానిక సీఐ శ్రీనివాసంతి ఎస్ఐలు శివశంకర్ నరేష్ జోక్యం చేసుకొని పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు నాలుగున్నర సంవత్సరాలుగా బకాయిలు చెల్లించకపోగా ఫైనాన్స్ కంపెనీ ఏవిధంగా ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకుంటుందో సమాధానం చెప్పాలని కోర్టు కమిషనర్ను నిలదీశారు. ఈ సందర్భంగా కోర్టు కమీషనర్ తాను వచ్చింది కోర్టు ఆదేశాల మేరకే వచ్చానని రైతుల బకాయిలు విషయం కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్తానని నాలుగవ తేదీన కోర్టులో వాయిదా ఉందన్నారు. రైతులకు కూడా ఈ కేసులో ఇంప్లీడ్ కావాలని కోరడంతో కోర్టు కమిషన్ ఏమి చేయ లేక వెళ్లిపోయారు.

కబడ్డీ పోటీలకు విజయవంతానికి సహకరించిన ప్రముఖులకు సన్మానం

- వైకాపా రాజంపేట,చిత్తూరు యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి కిషోర్ వెల్లడి

విశాలాంధ్ర -చౌడేపల్లె : నవంబర్ 24,25,26 తేదీలలో చిత్తూరు జిల్లా,పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లెలో జరిగిన అండర్ -17 కబడ్డీ పోటీలు దిగ్విజయంగా జరుగడానికి సహాయ, సహకారాలు అందించిన ప్రముఖులను ఘనంగా సన్మానించినట్లు వైకాపా రాజంపేట,చిత్తూరు యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి కిషోర్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా శనివారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్.రెడ్డెప్ప,వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కొండవీటి నాగభూషణం,ముడా చైర్మన్ నల్లబాల వెంకటరెడ్డి యాదవ్ తదితరులని పుష్పగుచ్ఛం,శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా మిద్దింటి కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అండర్ -17 కబడ్డీ పోటీలు దిగ్విజయంగా కావడంతో చౌడేపల్లి కీర్తిప్రతిష్టలు దేశవ్యాప్తంగా పెరిగాయన్నారు.ఇందులో మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పాత్ర అమోఘమైందని కొనియాడారు.కబడ్డీ పోటీల విజయంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్,జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి,ఫిజికల్ డైరెక్టర్ రామచంద్ర,ప్రైవేట్ ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ నాయకుడు లీలా కుమార్,నాగ్,కడియాల మహేష్,గాజుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ మహిళా ఉద్యోగుల విభాగం సమావేశానికి విచ్చేయండి

- డీసీసీబీ చిత్తూరు జిల్లా చైర్ పర్సన్ ఎం.రెడ్డెమ్మ కృష్ణమూర్తికి ఆహ్వానం

- ఏపీ డీసీసీబీ ఉద్యోగస్తుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బ్యాంకు రెడ్డెప్ప వెల్లడి

విశాలాంధ్ర -చౌడేపల్లె : చిత్తూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్ పర్సన్ ఎం.రెడ్డెమ్మ కృష్ణమూర్తిని శనివారం ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగస్తుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బ్యాంకు రెడ్డెప్ప మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈనెల 9,10 తేదీల్లో రాజమహేంద్రవరం జిల్లా,రాజమండ్రిలో ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగస్తులు ఆధ్వర్యంలో జరిగే జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మహిళా ఉద్యోగులు విభాగం సమావేశానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికని అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంకు రెడ్డప్ప మాట్లాడుతూ కేంద్ర సహకార బ్యాంకులో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు,వాటి పరిష్కారమే ధ్యేయంగా ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుండి అధిక సంఖ్యలో డిసిసిబి మహిళా ఉద్యోగులు హాజరవుతున్నారన్నారు.చైర్మన్ ఆహ్వానానికి సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగస్తులకు సమస్యలపై పూర్తి సహకారం అందిస్తామని,అదేవిధంగా ఆ సమావేశానికి హాజరవుతానని హామీ ఇచ్చారన్నారు.

సేవా భావంతో ముందుకు సాగాలి

: ఎన్ వి ఆర్ ట్రస్ట్ వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర - చౌడేపల్లి : అందరం సేవా భావంతో ముందుకు నడవాలని ఎన్.వి.ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు మండలంలోని పంచాయతీ కేంద్రం లద్దిగం నందు ప్రజలతో మమేకం కార్యక్రమం నిర్వహించారు ఆయన రాకతో లద్దిగం నందు పండగ వాతావరణం నెలకొంది గ్రామం లోని జామియా మసీదు నందు మదరస జమాత్ వారి కొరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓ గదికి భూమి పూజ చేశారు గ్రామంలోని రామాలయం నిర్మాణం కొరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు సామాజిక అవసరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు యువకులు బాణా సంచాలు బళ్లారి డ్రమ్ములతో ఆహ్వానం పలకగా మహిళలు మంగళ హారతులతో ఆయనకు ఎదురెళ్లి స్వాగతం పలికారు స్వాగతం పలికారు ఎన్ వి ఆర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివ కుమార్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, సందీప్ రెడ్డి, నారాయణ రెడ్డి, వెంకట రెడ్డి, జయపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్ రెడ్డి,వెంకట రమణ రెడ్డి, విరుపాక్షీ, లద్దిగం యూత్ వసీం, కాలేషా, చంద్ర బాబు, నారాయణ మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

డైట్‌లో 11,12 తేదీలలో కళాఉత్సవ్ పోటీలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్)లో ఈ మెల 11,12 తేదీలలో జిల్లా స్థాయి కళాఉత్సవ్ పోటీలు నిర్వహించ నున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ అన్నారు. శనివారం కళాశాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్య సంస్థలకు చెందిన అన్ని రకాల పాఠశాలలు, అలాగే జూనియర్ కళాశాలలో 9,10,11,12 తరగతులు చదువుతున్న విద్యార్థులు డైట్లో జిల్లా స్థాయిలో నిర్వహించే కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొనడానికి అర్హులన్నారు.మొత్తం 10 కళారూప పోటీలు ఉంటాయని, అందులో గాత్ర సంగీతం. వాద్య సంగీతం, నాట్యం, విబాలకు చెందిన పీటీలు 11వ తేదీన నిర్వహిస్తారని, అదే విధంగా ద్విమితీయ,త్రిమితీయ చిత్రణ, సాంప్రదాయ బద్ధ ఆటబొమ్మల ఆటలు, నాటకం(ఏకపాత్రాభినయం) వంటి పోటీలు 12వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక విద్యా సంస్థ నుంచి ఒకొక్కక్క కళారూపంలో ఒక బాలుడు. ఒక బాలిక మాత్రమే విడివిడిగా పాల్గొన్నాలని పేర్కొన్నారు. 2022 సంవత్సరం కళాఉత్సవ్ పోటీల్లో ప్రథము ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విద్యార్థులు ఈ సంవత్సరం పాల్గొనేందుకు అనర్హులన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమకు కావాల్సిన సామగ్రిని వారే తీసుకురావాలని సూచించారు.ప్రతి కళాకారుని ప్రదర్శనకు 5 నిమషాలు మాత్రమే ఇవ్వడం జురుగుతుందన్నారు.కళాఉత్సవ్ పోటీల్లో పాల్గొనేందుకు ఆశక్తి కలిగిన విద్యార్థులు డైట్ కళాశాల బొధనాసిబ్బంది నిర్మల -9985837519 నంబర్కు, అలాగే 9492633001,7780229110 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు. పాఠశాల తరపున పోటీ కార్యక్రమాల్లో పాల్గొనే వారి వివరాలను పోటీ అంశాలను డైట్ ఈమెయిల్(డీఐఈటీచిత్తూరు జీమెయిల్ డాట్ కంమ్ కు పంపించాలన్నారు.

200 మంది పలమనేరు సబ్ డివిజన్ పోలీసులకు మాక్ డ్రిల్

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు నియోజకవర్గం సబ్ డివిజన్ పరిధిలో డిఎస్పి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గంగవరం మండలం పరేడ్ గ్రౌండ్స్ నందు ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు పోలీసులకు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసులను ఉద్దేశించి మాట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణలో తమ విధు లు ఎలా నిర్వహించాలని దానితో పాటు ముఖ్య మంత్రి బందో బస్తులు విఐపి బందో బస్సులు పబ్లిక్ మీటింగ్స్ చాలా శ్రద్ధగా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. అధికా రుల మాట తూచా తప్పకుండా పాటించాలన్నారు.ఎక్కడ కూడా అలసత్వం వహించకుండా తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు. ప్రజలతో మమే కమై ఉండేదే సివిల్ పోలీసులని అసాం ఘిక శక్తులను ముందు గానే పసిగట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా అధికారులకు తెలియజేస్తూ ముం దస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అధికారులు సిబ్బంది. అందరూ చాలా బాగా పని చేశారని ప్రశంసి స్తూ అదేవి ధంగా వారి కేటా యిం చిన ఉద్యోగ బాధ్య తలను నిర్వహించాలని రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని అడిషనల్ ఎస్పీ హితవు పలికారు. అనంతరం పలమ నేరు డిఎస్పి సుధాకర్ రెడ్డి మాట్లా డుతూ... రాబోవు ఎన్నికలకు ఇప్పటినుండే మనమందరం సన్న ద్ధం కావాలని ఎన్నికల నేపథ్యంలో పబ్లిక్ మీటింగ్స్ విఐపి బందో బస్తులు ఎన్నో నిర్వహించాల్సి ఉంటుంది. కావున మాకు డ్రిల్ అందరూ మనసుపెట్టి చేయాలని పోలీస్ డిపార్ట్మెంట్‌కు మంచిపేరు తీసుకునిరావాలనితెలిపారు. అన్నిటికీ ఎప్పుడు సిద్ధం గా ఉండాలని ఎటువంటి పరిస్థితి అయినా ఎదుర్కోవాలని పోలీ సులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డిఎస్పితో పాటు ఆర్ ఐ నీలకంఠేశ్వర్ రెడ్డి సిఐలు ఎస్ఐలు పోలీసులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన విద్యార్థినులు

విశాలాంధ్ర -చిత్తూరు: రక్తదానం ప్రాణదానంతో సమానం అన్న అక్షర సత్యాన్ని ఆ విద్యార్థినులు గ్రహించారు. మానవత్వం సేవ తత్వంతో రక్తదానికి మేము సైతం అంటూ 31 మంది విద్యార్థులు ముందుకు వచ్చారు. చిత్తూరు నగరంలోని సావిత్రమ్మ మహిళా కళాశాల చెందిన 31 మంది విద్యార్థులు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శనివారం రక్తదానం చేసి తమ ఉదారతను చాటుకున్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు రెడ్ క్రాస్ ప్రతినిధులు సహదేవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మండల సమైక్య కేంద్రం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని మండల సమైక్య కేంద్రం వద్ద డ్వాక్రా మహిళలు మరియు సంఘ మిత్రలు మరియు సీసీలు, ఏపిఎం అందరూ కలిసి ఈరోజు కార్యక్రమంలో భాగంగా లింగ వివక్ష చూపద్దని ప్రతిజ్ఞ చేసారు, ఈ కార్యక్రమంలో ఏపిఎం మాట్లాడుతూ పిల్లల పెంపకంలో లింగ వివక్షత చూపరాదని బాలబాలికలను ఇద్దరినీ పెంపకం విషయంలో కానీ చదు వు విషయంలో కానీ సమాన హక్కులు కల్పించాలని బాలికలను చిన్నచూపు చూడరాదని వివరించారు, సమాజంలో బాలురైన బాలికలైన సమానమేనని చెప్పారు, అనంతరం మహిళలు అందరూ కలిసి మానవహారంలో ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.

వైకాపా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండల వైకాప పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సోమవారము ఉదయం 9:00 గంటలకు గుడిపాలా మండల కేంద్రము యందు ,గుడిపాల గ్రామీణ బ్యాంకు యెదురుగా (బస్టాప్ దగ్గర)వైకాపా గుడిపాలా మండల కార్యాలయం (సేవా కేంద్రము) ప్రారంభొత్సవ కార్య క్రమము జరుగును కావున పై తెలిపినా వారె కాకుండా ప్రజలందరూ కుల మతాలకు అతీతముగా పాల్గొని గౌరవ విజయానంద రెడ్డిగారి ప్రజా సేవా కార్య క్రమములొ బాగసామ్యులు కావల్సిందిగా కోరు కొంటూ వి. న్ .ఆర్ సేవా కార్యాలయం గుడిపాలా మండలం.

పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్

విశాలాంధ్ర - పాలసముద్రం : మండలంలోని ఆము దాల ఎల్ ఎన్ పురం పోలింగ్ కేంద్రాలను శనివారం నాడు తాసిల్దార్ బాబు పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఏమైనా మార్పు లు చేర్పులు ఉంటే సరి చేసుకోవచ్చని ఆయన అన్నారు అదేవిధంగా పెళ్లయి వెళ్లిపోయిన ఆడపిల్లలు మరణిం చిన వారి పేర్లను ఓటర్ల జాబితాలో నుండి తొలగిం చాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్కుమార్ ఆధ్వర్యంలో కార్వేటినగరం గంగాధరనెల్లూరు వాసి దాత దీపక్ కుమార్ ఆలయంలో కుటుంబ సభ్యులు శనివారం శ్రీవేణుగోపాలస్వామి రెండు మందికి పైగా అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆనంతరం టీటీడీ ఆలయ అధికారి సురేష్కుమార్ మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయడం అభినందనీ యమన్నారు. దీపక క్కుమార్ టీటీడీ అన్నదానం ప్రారంభించినప్పటి నుంచి అనేక సార్లు అన్నదానం చేపట్టి తమ దానగుణాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. ఇలా ప్రతి భక్తుడు ముందుకొచ్చి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రతి శుక్రవారం శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకోని తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు. టీటీడీ సిబ్బంది. పలువురు పాల్గొన్నారు.

పలమనేరు యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక







విశాలాంధ్ర - పలమనేరు : జిల్లా పరిష త్ ఉన్నత బాలికల పాఠశాలలో శనివారం సర్వసభ్య సమావేశానికి జిల్లా కార్యదర్శి ఏ కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది.ఈ సమా వేశంలో మండల శాఖ నూతన కార్యవ ర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగి ంది. ఈ ఎన్నికలకు పి. సి. బాబు ఎన్నికల అధికారిగా ఏ కృష్ణ మూర్తి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరిం చారు.ఈ నూతన కమిటీ వివరాలు : గౌరవ అధ్యక్షులుగా జి. హరి గోవిందయ్య , అధ్యక్షులుగా ఎస్. వేమచంద్రారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా బి.మంజుల రాణి,ఎస్ బషీర్, ప్రధాన కార్యదర్శిగా జి.రవీంద్ర,కోశాధికారిగా వి. భాస్కర్ ఎన్నికయ్యారు. అలాగే మండల కార్యదర్శిగా సహదేవయ్య, రమేష్ బాబు, జి .నాగరాజు, మహేశ్వరి, దేవిప్రియ,బాలరాజు ,ప్రత్యూష, కె .హేమలత పి.రేవతి ఎన్నికయ్యారు. అదేవిధంగా జిల్లా కౌన్సిలర్లుగా ఎస్.వేమ చంద్రారెడ్డి,జి.రవీంద్ర,ఎస్. ఆరిఫ్,వి.మురుగయ్య,టి. హరికృష్ణ , కె.సుబ్రహ్మణ్యం. ఆడిట్ కమిటీ కన్వీనర్ గా కె.శేఖర్,సి పి ఎస్ సబ్ కమిటీ కన్వీనర్గా పి. శ్రీనివాసులు,మహిళా కమిటీ కన్వీ నర్ గా ఎస్. ఇందిరా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధికి అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు గురుమూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ సి పి ప్రకాష్, జిల్లా నాయకులు ప్రసన్నకుమార్, డివిజన్ పరిధిలోని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.